

## గణితం.. తార్కిక జ్ఞానానికి సోపానం

◆ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ◆ హస్నాపూర్ జెడ్పీ పాఠశాలలో గణిత మేళా
◆ కలెక్టర్‌ను ఆసక్తికర ప్రశ్నలు అడిగిన విద్యార్థులు ◆ చిరునవ్వుతో సమాధానం చెప్పిన కలెక్టర్


# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 28 డిసెంబర్ 2025 | ■ 10 పేజీలు






# అడవి బిడ్డలకు విహార యాత్ర

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ హైదరాబాద్ తీసుకెళ్లి ఆధునిక ప్రపంచం చూపిస్తా ■ పర్యాటక శాఖ ద్వారా 30 బస్సులు ఏర్పాటు ■ అడవి బయటి నాగరికత చూడాలి

■ ఆదివాసీలు సామాజికంగా, రాజకీయంగా ఎదగాలి ■ ప్రతి ఒక్కరూ చదవాలి.. పలుకా, బలుపం నేనే ఇస్తా ■ గుడాల్లో అభివృద్ధి కోసం చర్యలు

■ ఉట్నూర్ మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి జూపల్లి

అడవులే ఆటపట్టుగా మనుగడ సాగిస్తున్న ఆదివాసులకు బయటి ప్రపంచపు సమాజం నాగరికత,సంస్కృతి చూపించి వారిలో సామాజిక చైతన్యం పెంపొందించేందుకు పర్యాటక, సాంకృతిక శాఖ ద్వారా వెయ్యి మంది ఆదివాసులను 30 బస్సుల్లో హైదరాబాద్ కు విహార యాత్రకు తీసుకెళ్తానని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపెల్లి కృష్ణా రావు అన్నారు. శనివారం ఉట్నూర్ మండలం దొంగచింత గ్రామ పంచాయతీ పరిధిలోని కుమ్మరి కుంట గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కోలాం గిరిజనులను ఉద్దేశించి మాట్లాడారు. మినీ కాశ్మీర్‌గా పిలిచే ఉమ్మడి ఆదిలాబాద్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులు వస్తుంటారు. కానీ, ఇక్కడే పుట్టి పెరిగిన అడవి బిడ్డలకు ఆధునిక ప్రపంచం ఎలా ఉంటుందో తెలియకపోవడం కలచివేసిందని, అందుకే కుమ్మరికుంట గూడెం ఆదివాసీలను ప్రత్యేక బస్సుల్లో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు తీసుకువెళ్తామని మంత్రి జూపల్లి కృష్ణా రావుఅన్నారు. నగరంలోని చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ఆకాశహర్మ్యాలు, మెట్రో రైళ్లు, ఎయిర్ పోర్టు,నగరవాసుల జీవన విధానాన్ని చూపిస్తామని మంత్రి అన్నారు.

వివరాలు5లో

మాట్లాడుతున్న సీపీ అంబర్ కిషోర్ ఝూ



## నేర రహిత కమిషనరేట్ లక్ష్యంగా ముందుకు సాగుతాం

■ రామగుండం సీపీ అంబర్ కిషోర్ ■ కమిషనరేట్‌లో తగ్గిన నేరాలు

■ ప్రజల్లో పోలీసు వ్యవస్థపై బలమైన నమ్మకం కలిగిస్తాం..

■ మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

డిసెంబర్ 31న అర్ధరాత్రి వరకు రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కొనసాగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ స్పష్టం చేశారు. ఈ సంవత్సరం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాలు తగ్గాయని, నేర రహిత కమిషనరేట్ లక్ష్యంగా ముందుకు సాగుతూ ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై బలమైన నమ్మకం కలిగిస్తామని వెల్లడించారు.

## ప్రజా సేవలో సర్పంచులు ఆదర్శంగా నిలవాలి

■ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలి

■ సర్పంచులకు మంత్రి జూపల్లి కృష్ణారావు దిశానిర్దేశం



## హక్కుల సాధన కోసం.. కదం తొక్కిన జర్నలిస్టులు

జీవో నంబర్ 252ను తక్షణమే సవరించాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టరేట్‌ల ఎదుట నిరసన చేపట్టారు. కొత్త జీవో వల్ల అనేక మంది డెస్క్, జర్నలిస్టులు అక్రిడిటేషన్లు కోల్పోవాల్సి వస్తుందని, జీవో 252ను సవరించాలన్నారు.





## వైభవంగా అయ్యప్ప మండల మహా పడిపూజ

దండేపల్లి మండలంలోని గూడెంగుట్ట అయ్యప్ప మందిరంలో శనివారం వైభవంగా అయ్యప్ప స్వామి మహామండల పడిపూజ నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు, గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమా చార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# గణితం.. తార్కిక జ్ఞానానికి సోపానం

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- హస్నాపూర్ జెడ్పీ పాఠశాలలో గణిత మేళా
- కలెక్టర్‌ను ఆసక్తికర ప్రశ్నలు అడిగిన విద్యార్థులు
- చిరువ్వుతో సమాధానం చెప్పిన కలెక్టర్











**ఉట్నూర్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
గణితం విద్యార్థుల్లో తార్కిక శక్తిని, ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం ఉట్నూర్ మండలం హస్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గణిత బోధనాభ్యసన సామగ్రి మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గణిత ఉపాధ్యాయుడు అజయ్, విద్యార్థులు సంయుక్తంగా తయారు చేసిన గణిత నమూనాలను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. విద్యార్థులు చెప్పిన సమాధానాలతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలోని కిచెన్ గార్డెన్‌ను పరిశీలించి, ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బోధనాభ్యసన సామగ్రి వినియోగం వల్ల క్లిష్టమైన గణిత సూత్రాలు కూడా సులభంగా, ఆసక్తికరంగా అర్థమవుతాయన్నారు. విద్యార్థులు గణితాన్ని భయం లేకుండా ఆచరణాత్మకంగా నేర్చుకోవాలని సూచించారు. స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్‌లో ఈ పాఠశాల రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని, ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు అవసరమైన తాగునీరు, గ్రంథాలయం, క్రీడా సామాగ్రి, గణిత ల్యాబ్, బెంచీలు వంటి మౌలిక వసతులను త్వరలోనే కల్పిస్తామని అన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కలెక్టర్‌తో ఆంగ్లంలో సంభాషించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మీ బాల్యం ఎలా గడిచింది. కలెక్టర్ కావాలనే లక్ష్యం ఎందుకు ఎంచుకున్నారు. విద్యా విధానంలో ఎలాంటి మార్పులు అవసరం.. అంటూ విద్యార్థులు అడిగిన ఆసక్తికరమైన ప్రశ్నలకు కలెక్టర్ చిరునవ్వుతో సమాధానాలిచ్చారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని ఆయన మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాధవ్ విమల బాయి, ప్రధానోపాధ్యాయులు తిరుపతి, గణిత ఉపాధ్యాయులు అజయ్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూరియా స్లాట్ బుకింగ్ సమస్యతో రైతుల ఇబ్బందులు



**బోథ్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ కేంద్రంలో యూరియా కొరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్లాట్ బుకింగ్ విధానం కారణంగా అనేక మంది రైతులు యూరియా పొందలేక పోతున్నారని, గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న, సన్నకారు రైతులు ఈ విధానం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని అన్నారు. చాలా మంది రైతుల వద్ద ఇప్పటికీ సాధారణ ఫోన్లు మాత్రమే ఉండటం వల్ల స్లాట్ బుకింగ్ చేయడం సాధ్యం కావడం లేదని వాపోయారు. స్మార్ట్ ఫోన్‌లు లేని రైతులు తమ చేతిలో ఉన్న చిన్న మొబైల్ ఫోన్లు చూపిస్తూ మాకు యాప్ ఎలా వాడాలి? స్లాట్ ఎలా బుక్ చేయాలి అంటూ నిరసన తెలిపారు.యూరియా గోదాములు, డీలర్ల వద్ద సరిపడా నిల్వలు లేకపోవడం వల్ల రోజూ యాప్‌ను ఓపెన్ చేసినా స్లాట్ దొరకడం లేదని రైతులు అంటున్నారు. దీంతో పంటకు అవసరమైన కీలక దశలో యూరియా అందక దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనులు సమయానికి చేయకపోతే పంటపై తీవ్ర ప్రభావం పడుతుందని రైతులు చెబుతున్నారు.రైతులు ప్రభుత్వాన్ని కోరుతూ స్లాట్ బుకింగ్ విధానాన్ని వెంటనే సరళీకరించాలి. స్మార్ట్ ఫోన్ లేని రైతుల కోసం ఆఫ్లైన్ విధానంలో యూరియా పంపిణీ చేయాలి. ప్రతి గ్రామంలో సరిపడా యూరియా స్టాక్ అందుబాటులో ఉంచాలన్నారు. స్లాట్ బుకింగ్ విధానాన్ని మార్చకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు చేపడతామని రైతులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



## కామన్‌పల్లి సర్పంచుకు సన్మానం

**జన్నారం, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని కామన్ పల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులను మగ్గిడి ప్రణవ్ కుమార్ షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మగ్గిడి ప్రణవ్ మాట్లాడుతూ జన్నారం మండల చరిత్రలోనే 3 సార్లు సర్పంచ్ గా గెలిచిన పేరం శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సేవకు పాటుపడేవారినే ప్రజలు ఆశీర్వదించి ఎన్నుకుంటారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ సర్పంచ్ ఆత్రం గోదావరి మారుతీ గారు కామానపల్లి గ్రామ ఉపసర్పంచ్ తేజావత్ భరత్ నాయక్,వార్డు సభ్యులు చాట్ల తిరుమల-తిరుపతి, కత్తెరపాక కావ్య-ప్రేమ్ కుమార్,పేరం రమ-మహేందర్, జునుగురు గంగజల-గణేష్,తోకల భీమయ్య, వంగల శేఖర్,గ్రామ పెద్దలు మునిగెల భాస్కర్,ముల్కల్ల లచ్చన్న,పేరం రవి,యాట పరమేష్,యూత్ సభ్యులు రాగంశెట్టి ప్రవీణ్,కొత్తపెల్లి రమేష్, కొత్తపెల్లి సురేష్, పేరం రాజేందర్,అచ్చె సాయి కుమార్,చందనగిరి వెంకటేష్, వంగల అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**నిర్మల్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శాఖ ఆధ్వర్యంలో జనవరి 3ది5 జరిగే రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఎస్ఆర్ గర్ల్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నిర్మల్ జిల్లా కన్వీనర్ మూడపల్లి దినేష్ మాట్లాడుతూ... శంషాబాద్‌లో జరగబోయే 44వ రాష్ట్ర మహాసభలను విద్యార్థులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. మహాసభలలో రాష్ట్రంలో ఉన్న ప్రముఖులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొంటున్నారని, జనవరి 3-5 తేదీలలో శంషాబాద్‌లో జరుగుతుందన్నారు.




## మందమర్రిలో 28 నుంచి
# సమ్మక్క, సారక్క జాతర



**మందమర్రి, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
మందమర్రి పట్టణంలోని పాలవాగు అటవీ ప్రాంతంలో జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు సమ్మక్క- సారక్క జాతరను వైభవంగా జరుపుకోవాలని మందమర్రి జీఎం రాధకృష్ణ అన్నారు. జాతర నిర్వహణ కు అన్ని ఏర్పాట్లు సింగరేణి చేస్తుందన్నారు. జీఎం కార్యాలయంలో జీఎం రాధాకృష్ణ తన చాంబర్లో సమ్మక్క సారక్కల జాతర ఏర్పాట్ల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. గుర్తింపు సంఘం నాయకులు, అన్ని డిపార్టుమెంట్ల అధికారులు సమన్వయంతో జాతర నిర్వహణకు కృషి చేయాలన్నారు. ఇప్పటి నుంచే జాతర నిర్వహణ కోసం చేపట్టాల్సిన పనుల గురించి అధికారులు ప్లాన్ చేసుకోవాలన్నారు. సమ్మక్క సారక్క గద్దెల వద్ద చేపట్టాల్సిన పనుల ఏర్పాట్ల పై చర్చించారు. జాతర వద్ద భక్తులకు తాత్కాలిక మరుగుదొడ్లు, మంచి నీటి వసతులతో పాటు, విద్యుత్ దీపాల ఏర్పాట్లపై కూడ దృష్టి పెట్టాలన్నారు. జాతరకు భక్తులు వెళ్లేందుకు వీలుగా సౌకర్యవంతమైన తాత్కాలిక రోడ్లను కూడ ఏర్పాటు చేయాలన్నారు. మేడారం జాతరను తలపించే విధంగా ఏర్పాట్లు ఉండాలని తెలిపారు. యూనియన్ ప్రతినిధులు తగిన సహకారం అందించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీతోనే
# అభివృద్ధి సాధ్యం

**మందమర్రి, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
మందమర్రి మండలం సారంగపల్లి గ్రామ పంచాయతీలో డీసీసీ అధ్యక్షుడు రఘునాథరెడ్డి, మాజీ సర్పంచ్ ఆసంపల్లి రాజన్న ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందరరేగా వారికి రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.

# పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేలా కృషి

**నిర్మల్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న పాత్రికేయులకు ఇంటి స్థలాలను కేటాయించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మాజీ మంత్రి ఏ ఇంద్రకరణ్ రెడ్డి మాజీ డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో పాత్రికేయులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలను సందర్శించి సంఘీభావం తెలిపారు. జిల్లా ఇంచార్జీ మంత్రి ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి ఎఫ్ఎసి చైర్మన్ ధర్మాజీ రాజేందర్ మాజీ జేఏసీ నాయకులు కొత్త శేఖర్ ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి గజేందర్ జిల్లా అధ్యక్షులు భూమున యాదవ్ ఐఎంఏ వైద్యులు డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డి మురళీధర్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ తదితరులు సంఘీభావం తెలిపారు.



# అహ్లాదం పంచని.. పల్లె ప్రకృతి వనం

- కనిపించని ఆహ్లాదం.. పచ్చదనమంతా ఉత్తిదేనా?
- ప్రకృతి వనంలో మొక్కలు.. విరిగిన ఆట వస్తువులు
- నిర్వహణ లేక ముళ్లపొదల్లోనే కనిపిస్తున్న మొక్కలు
- కొరవడిన జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ
- నిర్వహణపై పంచాయతీలకు చిత్తశుద్ధి కరువు











**లోకేశ్వరం, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)** గ్రామాల్లో ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు ఏర్పాటు చేసిన పల్లెప్రకృతి వనాల్లో అడుగుపెట్టే నాథుడే కరువయ్యాడు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రకృతి వనాల వైపు పంచాయతీ సిబ్బంది కన్నెత్తయిన చూడడం లేదు. దీంతో పిచ్చిమొక్కలు, ముళ్లపొదల్లోనే పల్లె ప్రకృతి వనాలు కనిపిస్తున్నాయి. జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం ప్రజలకు అహ్లాదాన్ని పంచడం లేదు.ప్రభుత్వం పచ్చదనంతో పాటు పల్లె ప్రకృతి వనాల్లో చిన్నారుల కోసం వివిధ రకాల ఆట వస్తువులను ఏర్పాటు చేసింది. అయితే ఏడాదిన్నర క్రితం సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది.పట్టణాల్లోని గార్డెన్లకు దీటుగా గ్రామాల్లోనే పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. స్థానికులు సైతం సెలవు రోజుల్లో కుటుంబ సమేతంగా పల్లె ప్రకృతి వనాలకు వెళ్లి ప్రకృతి అందాలను తిలకించి అస్వాదించారు.పల్లె ప్రకృతి వనాల్లో వివిధ రకాల పూల మొక్కలతో పాటు ప్రత్యేకమైన గడ్డిని ఏర్పాటు చేయడంతో స్థానికులు అనందం వ్యక్తం చేశారు.అనంతరం పల్లె ప్రకృతి వనంలో చిన్నారులు ఆట వస్తువులతో అనందం పొందేవారు. పల్లె ప్రకృతి వనంలోని ఆట వస్తువులు విరిగిపోయాయి. అట వస్తువుల మరమ్మత్తుతో పాటు ప్రకృతి వనం నిర్వహణకు నిధుల కొరత వల్ల పనులు ముందుకు సాగడం లేదు. ఆటలు అడడానికి ఎంతో ఆశతో వచ్చే చిన్నారులు నిరాశతో వెనుదిరుగుతున్నారు.గ్రామ పంచాయతీ అధ్వర్యంలో పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు ఇతర పనులు చేపట్టిన ఆట వస్తువుల మరమ్మతులు పనులు ముందుకు సాగడం లేదు.ఉన్నతాధికారులు స్పందించి ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే ప్రకృతి వనంలోని ఆట వస్తువులకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. అధ్యాత్మిక అనందాన్ని పొందడంతో పాటు ప్రకృతి అందాన్ని తిలకించడానికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు సైతం తరలివస్తుంటారు. ఏది ఏమైనా ముధోల్‌కు మణిహారంగా ఉన్న పల్లె ప్రకృతి వనం పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని స్థానికులు సైతం కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి సుప్రియ వివరణ కోరగా పల్లె ప్రకృతి వనంలోని ఆట వస్తువుల మరమ్మతుకు నిధుల కొరత ఉందని త్వరలోనే బాగు చేయిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ఇప్పటికే గ్రామ పంచాయతీ సిబ్బందిచే పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు పూల మొక్కల చుట్టూ ఉన్న గడ్డిని తీసి వేసామన్నారు.ఉన్నత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తామని తెలిపారు.పల్లె ప్రకృతి వనం నిర్వహణపై దృష్టి సారించామన్నారు.

# స్కానింగ్ సంబంధిత పూర్తి వివరాలు నిర్ణీత నమూనాలో నమోదు చేయాలి

## మంచిర్యాల వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిత




**మంచిర్యాల, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)** జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలలో సాంకేతిక వైద్య నిపుణులు, సిబ్బంది, స్కానింగ్ చేసిన వివరాలను నిర్ణీత నమూనాలో తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా అడ్వైజరీ కమిటీ చైర్ పర్సన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో లింగ నిర్ధారణ పరీక్షలు, పిసిపి ఏంటి యాక్టివ్ పై ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అరుణశ్రీ, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో పి సి పి ఎన్ డి టి యాక్ట్ ప్రకారం 53 స్కాన్ కేంద్రాలు పని చేస్తున్నాయని, ఇందులో 4 ప్రభుత్వ పరంగా, 49 ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలు స్త్రీ వైద్య నిపుణులు, రేడియాలిస్టులు, సూపర్ స్పెషలిస్టులు ద్వారా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో స్కానింగ్ పరికరము నిర్వహిస్తున్న వైద్యుల వివరములు నమోదు అయి ఉండాలని, అదే విధంగా ప్రతి కేంద్రంలో లింగ నిర్ధారణ పైన తీసుకుంటున్న చర్యల వివరాలపై ఫ్లెక్సీ, పోస్టర్ల ద్వారా అవగాహన కలిగించాలని తెలిపారు. లింగ నిర్ధారణ చేయబడదు, చెప్పబడదు, అడిగిన వారికి, చెప్పిన వారికి యాక్ట్ ప్రకారంగా చర్యలు చేపట్టబడును అని వివరాలను ప్రదర్శించాలని, స్కానింగ్ కేంద్రంలో గర్భవతులకు కుర్చీలు, త్రాగునీటి సౌకర్యము కల్పించాలని, వైద్యుల వివరాలు, రుసుముల వివరాలు గోడ పై అతికించాలని తెలిపారు. గర్భవతుల స్కానింగ్ పూర్తి వివరాలను ఫార్మ్ ఆఫ్ లో నమోదు చేయాలని, స్కానింగ్ చేసుకుంటున్న గర్భవతి సంతకం తీసుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలు గర్భవతులకు, తల్లులకు, ఇంటి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. కమిటీ సభ్యులు అడిగిన ప్రకారంగా మండలాల వారిగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, గోడ ప్రతులు, కరపత్రాలు, స్థానిక ఛానళ్ల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. బర్త్ రూట్ ఆసుపత్రికి సంబంధించిన స్కానింగ్ మెషిన్ ను అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. పిసిపి ఏంటి పోర్టల్ లో వచ్చిన వివరాలను తెలియజేసి తగు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో గర్భవతులకు చేసే స్కానింగ్ మాత్రమే కాకుండా సూపర్ స్పెషాలిటీ వైద్యులు చేస్తున్న వారి స్కానింగ్ వివరములు కూడా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హీల్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఎన్.జి.ఓ. డా. చుంచు రాజ్ కిరణ్, గైనకాలజిస్ట్ డా. నలుమాసు శ్రీదేవి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గైనకాలజిస్టు పెడియాట్రిషన్లు, ఫిజీషియన్లు, డిపిఓ ప్రశాంతి, సిహెచ్ఓలు వెంకటేశ్వర్లు, దిశా సమన్వయకర్త రమేష్, సుమన్, సీనియర్ అసిస్టెంట్ హారిక, డిపిహెచ్ఎన్ పద్మ, వసుమతి మార్తా, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వంపై తప్పకుండ ఒత్తిడి తెచ్చి పరిష్కరించేలా కృషి చేస్తానని బీజేఎల్పి నేత మహేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం ఎస్టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిట్టు గజేందర్, జిల్లా అధ్యక్షులు భూమన్న యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి ఉపాధ్యాయులను ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జుట్టు గజేంద్రుడు ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా జుట్టు గజేందర్ ఎమ్మెల్యేకు పలు అంశాలు వివరించారు. తమ సంఘంలో జిల్లా నుండి రాష్ట్ర పదవికి అవకాశం రావడం ఇదే తొలిసారి అని వివరించారు. విద్యాహక్కు చట్టం అమల్లోకి రాకముందు నియామకమైన ఉపాధ్యాయులు రెండేళ్లలో టెట్ ఉత్తీర్ణత సాధించాలన్న సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50 వేల మంది ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులు టెట్ సమస్యతో తీవ్ర ఆందోళనకు చెందుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యలపై ప్రత్యేకంగా సర్వీస్ రూల్స్, పెండింగ్ బిల్లులు, డీఏలు, పీఆర్సీ, సీపీఎస్ రద్దు వంటి అంశాలను శాసనసభలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. భూమన్న యాదవ్, జె. లక్ష్మణ్, నాయకులు ఇర్ఫాన్ శేఖ్, వెంకటేశ్వరరావు, లక్ష్మిపతి, లింగయ్య, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీటీసీకి ఇంద్రకరణ్ రెడ్డి పరామర్శ

**నిర్మల్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మాజీ జెడ్పిటిసి ఒస రాజేశ్వర్‌ను మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఫార్మర్శించారు. ఆయన వెంట అల్లోలసురేందర్ రెడ్డి, ఎర్ర రఘునందన్ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాజేందర్, పాకాల రామచందర్, బోరిగం సర్పంచ్ అర్జున్ రెడ్డి, మాజీ కోప్షన్స్ సభ్యులు సయ్యి సిరాజుద్దీన్, కల్లెడ భూమన్న, సత్యనారాయణ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు గంగారెడ్డి, నరహరి, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్ పరామర్శించారు.

# లెప్రసీ సర్వే డబ్బులు ఇవ్వాలి

**నిర్మల్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)** వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన లెప్రసీ సర్వేలో పాల్గొన్న ఆశా వర్కర్లకు సర్వే పారితోషికం డబ్బులు చెల్లించాలని కోరుతూ శనివారం ఆశ వర్కర్లు ఆందోళన నిర్వహించారు. కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్నికలెక్టర్ కార్యాలయం ఏవో సూర్యారావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సురేష్, ఆశా వర్కర్ల సంఘం నాయకులు చంద్రకళ, సుజాత, ఇంద్రమాల, తదితరులు ఉన్నారు.



# జిల్లాలో పార్టీని బలోపేతం చేద్దాం

**కాగజ్‌నగర్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంతా కలిసికట్టుగా కృషి చేద్దామని డీసీసీ అధ్యక్షురాలు సుగుణ అన్నారు. కాగజ్‌నగర్‌లో ఎమ్మెల్సీ దండే విఠల్ నివాసంలో శనివారం జిల్లా స్థాయి డీసీసీ కమిటీ నూతన కార్యవర్గ విస్తరణ సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టినట్టు వివరించారు. నిరుపేదలకు అన్ని పథకాలు అందేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గడీల పాలనను బద్దలు కొట్టి ప్రజలకు విముక్తి కల్పించి ప్రజా పాలన కార్యక్రమాలు చేస్తోంది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు వంద శాతం న్యాయం జరుగుతుందని చెప్పారు. పదవులు రాలేదని నిరుత్సాహ పడకుండా పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కొంత మంది కోవర్టులుగా వ్యవహరించి ఇతర పార్టీలకు మద్దతు పలికారని పక్కా ఆధారాలు ఉన్నాయని తెలిపారు. వీరిపై తప్పకుండా క్రమశిక్షణ చర్యలు



తీసుకుంటామని అన్నారు. త్వరలో నిర్వహించే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బిహార్‌లో ఓటు దొంగతనం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. త్వరలోనే జాతీయ కమిటీ నేతృత్వంలో నిజాలను ప్రజల ముందుకు తీసుకెళ్లనున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సముచితం తప్పకుండా కల్పిస్తున్నదని చెప్పారు. పదవులు రాని వారు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ఇంటింటా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ సిర్పూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ ఉందని చెప్పారు. సిర్పూరు నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో పార్టీకి వచ్చిన ఓటింగ్ శాతం, ప్రస్తుతం వచ్చిన ఓటింగ్ శాతం పోలిస్తే 51 శాతం పెరిగిందని తెలిపారు. సమావేశంలో మాజీ జడ్పీ చైర్మన్ సిడాం గణపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీవర్ధన్, మహేష్, మార్కెట్ కమిటి చైర్మన్ సుద్దాల దేవయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండా శ్యాం, ఆత్మ చైర్మన్ రామరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగీర్, నూతనంగా గెలుపొందిన సర్పంచిలు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచి, నాయకుల పిల్లల శంకరయ తదితరులు పాల్గొన్నారు. పార్టీలో సముచిత స్థానం కల్పించడం లేదని వాపోయారు. సిర్పూరు నియోజకవర్గంలో స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు మూడో స్థానంలో నిలిచారని అన్నారు. విషయాన్ని జిల్లా నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. పరిస్థితి చేజారిపోతోందని గ్రహించిన పలువురు నాయకుకలు కార్యకర్తలను సముదాయించారు.



## 252 జీవోను సవరించాలి

**నిర్మల్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

జర్నలిస్టుల సంక్షేమం అక్రిడేషన్ల జారీకి ప్రభుత్వం విడుదల చేసిన 252 జీవోను వెంటనే సవరించి అరులైన పాత్రికేయులు అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని శనివారం డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వర్కింగ్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో వల్ల పాత్రికేయులకు తీవ్ర నష్టం జరుగుతుందని పాత్రికేయులు ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం ఏవో కు వినతిపత్రం అందజేశారు.

**జీవో సవరణ చేయాలని వినతి పత్రం**

ప్రభుత్వం పాత్రికేయుల సంక్షేమం కోసం జారీ చేసిన జీవోను సవరణ చేయాలని కోరుతూ టీయుడబ్ల్యూజేయు ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. కలెక్టర్ కార్యాలయం వద్ద నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపిన పాత్రికేయులు 252 జీవో వల్ల పాత్రికేయులకు నష్టం జరుగుతుందని దీనికి సవరించి ఆరులని జర్నలిస్టులందరికీ అక్కడ సంక్షేమ ఫలాలు అందించేలా కృషి చేయాలని వినతిపత్రం అందించారు.



## విద్యార్థులకు బూట్లు పంపిణీ

**దండేపల్లి, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

దండేపల్లి మండలంలోని కొండాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం బూట్లు పంపిణీ చేసారు. కీర్తి శేషులు ఇప్ప గంగా భవాని జ్ఞాపకార్థం పంపిణీ చేసారు. ఇప్పలచ్చున్న . గ్రామ సర్పంచ్ ఇప్పరవల్లి సురేందర్ చేతుల మీదుగా పంపిణీ చేసారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇప్ప కిష్టయ్య. మాజీ ఉప సర్పంచ్ ఇప్ప రమేశ్. ఇప్ప సురేందర్. గ్రామస్థులు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పిచ్చి మొక్కల తొలగింపు

**వాంకిడి, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

బంబార గ్రామ పంచా యతీ పరిధిలోని గొల్లగూడకు వెళ్లే మెయిన్ రోడ్డు పక్కన గల పిచ్చి మొక్కలను సర్పంచ్ బెండరే కృష్ణ ఆధ్వర్యంలో శనివారం తొలగించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే తన ధ్యేయమన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. చెత్త చెదరాన్ని ఎక్కడ పడితే అక్కడ వెయకూడదని అన్నారు. రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంతోష్, పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ కార్మికులు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న కలెక్టర్ రాజార్షి షా

**ఆదిలాబాద్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

జిల్లా కలెక్టర్ రాజార్షి షా మరోసారి తన మానవత్వం చాటుకున్నారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న బాలిక చికిత్సకు అవసరమైన ఆర్థిక సాయాన్ని తన సొంత ఖర్చుల నుంచి అందజేసి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు. ఇచ్చోడ మండలం ముక్రా (బి) గ్రామానికి చెందిన మోహితె శివాంగిఅనే చిన్నారి థలసేమియా వ్యాధితో చిన్న వయసులో బోన్ మరో సర్జరీ ఉన్నందున, ప్రస్తుతం బెంగళూరులో చికిత్స పొందుతున్నారు. ఆ చిన్నారికి త్వరలో అత్యవసరంగా ఆపరేషన్ చేయాల్సి ఉంది. ఈ విషయం, ఆపరేషన్‌కు అయ్యే ఖర్చుల గురించి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాజార్షి షా తక్షణమే స్పందించారు. చిన్నారి చికిత్స నిమిత్తం తన సొంత నిధుల నుంచి రూ. 50,000/-ఆర్థిక సాయాన్ని అందించాలని నిర్ణయించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో



శివాంగి తాతయ్య, నానమ్మలను కలెక్టర్ ఆహ్వానించారు. వారిని పరామర్శించి, ఈ మొత్తాన్ని వారికి అందజేశారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చూపిన ఔదార్యం పట్ల శివాంగి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, కలెక్టరేట్ పర్యవేక్షకులు శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## విహారయాత్రకు కేరళ గ్రామర్ పాఠశాల విద్యార్థులు



**జైనూర్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

జైనూరు మండల కేంద్రంలోని కేరళ గ్రామర్ పాఠశాల విద్యార్థులు విహార యాత్రకు వెళ్లారు. ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు విద్యార్థులు శుక్రవారం ఆదిలాబాద్ సమీపంలోని గులాబ్ సింగ్ ఫిలిం సిటీ కి వెళ్ళగా శనివారం హయ్యర్ సెక్షన్ విద్యార్థులు విహార యాత్ర కోసం నిజామాబాద్‌లోని సుభాష్ గార్డెన్‌కి వెళ్లారు. ఈ ఎడ్యుకేషనల్ టూర్‌లో విద్యార్థులకు నూతన అంశాలపై అవగాహన కలిగించడంతోపాటు విద్యార్థులు చాలా ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఆటపాటలతో పాటు వనభోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షేక్ జమీల్, ప్రిన్సిపాల్ షేక్ అఖిల్, డైరెక్టర్ రిజ్వానా కౌసర్,ఎక్సలెంట్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ ఇక్బాల్, ఉపాధ్యాయులు అభయ్, అబ్దుల్లా, తార, సుమయ్య, సంగీత, సుఖ దేవి, ఇందల్, వినోద్, శ్రీలత,కల్యాణి తదితరులు ఉన్నారు.



## సంక్షేమ పథకాలు అందజేస్తాం

**జైనూర్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు జంగాం ప్రజలకు వర్తింపజేసి అభివృద్ధికి పాటు పడుతామని డీసీసీ అధ్య క్షురాలు ఆత్రం సుగుణ అన్నారు. మండలంలోని జంగాంలో శనివారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, కార్యకర్తలు ఆమెకు డప్పులు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. సర్పంచ్ పెందుర్ అనసూయా అర్జున్ గ్రామస్థుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ అధ్యక్షురాలు సర్పంచ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. జనసేన యూత్ అధ్యక్షుడు సయ్యద్ ఈరానేతో పాటు ఉపాధ్యక్షులు జైరాం, బాలు, చాహకటి క్రిష్ణ, సబేర్, మారుతి, కొలె దాదారావ్, షేక్ హసన్, కిర్తన్‌రావ్, సయద్ షకీల్, రాథోడ్ దినేష్, పెందుర్ సంజు,భీంరావ్, గోపాల్, ఇస్మాయిల్, సురెందర్, జాధవ్ రవిందర్‌లు, గ్రామంలోని పలువురు యువకులు సుగుణక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణ మాట్లాడుతూ జంగాంలో భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమని చెప్పారు. జంగాం వాసులకు ప్రభుత్వం పరంగా ఇందిరమ్మ ఇళ్ల, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నాయకుడు పెందుర్ అర్జున్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### జీవో 252 వ్యతిరేకిస్తూ

## జర్నలిస్టుల ఆందోళన

**మంచిర్యాల, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252ను వెంటనే సవరించాలని డిమాండ్ చేస్తూ ఐక్య జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. శనివారం కలెక్టరేట్ ముందు ప్లా కార్డులతో జర్నలిస్టులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ యూనియన్ల నాయకులు మాట్లాడుతూ అక్రిడేషన్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని మానుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో 23 వేల అక్రిడిటేషన్ కార్డులివ్వగా, కొత్త జీవోతో 10 వేలకు పైగా కార్డులకు కోత పడే ప్రమాదం ఉందన్నారు. గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఒక కార్డు ఉండేదని.. ఇప్పుడు అది రద్దు చేసి, స్టేట్, జిల్లా, మండల స్థాయిలలో మాత్రమే కార్డులివ్వాలని నిర్ణయించడం దారుణమన్నారు. గతంలో జనరల్, స్పోర్ట్స్, కల్చరల్, ఫిల్మ్, కార్టూనిస్టులకు ప్రత్యేక కోటా ఉండేదని, ఇప్పుడీ కోటాను రద్దుచేసి, ఫ్రీలాన్స్ కోటాలో, అదీ కార్టూనిస్టులకే పరిమితం చేశారని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. రాష్ట్రస్థాయి అక్రిడిటేషన్‌కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేండ్ల అనుభవం ఉండాలని, జిల్లా, మండల స్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేశారని, కానీ వీరి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోలేదన్నారు. ఇది వరకు పట్టణ ప్రాంతాలు, మండలాల్లో 50 వేల జనాభాకు ఒక అక్రిడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారు, కానీ ఇప్పుడు మండలానికి ఒక కార్డు మాత్రమే ఇస్తారని ఆ జీవోలో పేర్కొనటం సరికాదన్నారు.





# నేర రహిత కమిషనరేట్ లక్ష్యంగా ముందుకు సాగుతాం

- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా
- రామగుండం కమిషనరేట్‌లో తగ్గిన నేరాలు
- ప్రజల్లో చట్టాలపై బలమైన నమ్మకం కలిగిస్తాం
- డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్
- మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

**మంచిర్యాల, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
డిసెంబర్ 31న అర్ధరాత్రి వరకు రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కొనసాగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. ఈ సంవత్సరం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాలు తగ్గాయని, నేర రహిత కమిషనరేట్ లక్ష్యంగా ముందుకు సాగుతూ ప్రజల్లో పోలీస్ వ్యవస్థ పై బలమైన నమ్మకం కలిగిస్తామని వెల్లడించారు. గోదావరిఖనిలో కమిషనరేట్ కార్యాలయంలో ఆయన శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్థిక లాభం కోసం చేసిన హత్యలు, దోపిడీలు, పగలు, రాత్రి గ ృహాలలో జరిగే దొంగతనాలు, అల్లర్లు, అత్యాచారం, మోసం, హత్యాయత్నం లాంటి ప్రధాన నేరాలు 2024 తో పోల్చితే తగ్గాయని చెప్పారు. ఇది మెరుగైన నివారణాత్మక పోలీసింగ్ అన్నారు. వివిధ శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఫలితంగా సాధ్యమైందని పేర్కొన్నారు. దొంగతనాలు నేరాలలో పెరుగుదల కనిపించినప్పటికీ, నిరంతర పర్యవేక్షణ, పోలీసుల దృశ్యమానత పెంపు, ప్రజల భాగస్వామ్యంతో కూడిన కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ చర్యల ద్వారా నేరాల గుర్తింపు, ప్రతిస్పందన మరింత బలపడిందన్నారు. 2024 తో పోల్చుకొంటే 2025 లో ఆస్తి నష్టం రికవరీ శాతం 22 శాతం పెరిగిందని తెలిపారు. నూతన సంవత్సరంలో నేర నియంత్రణ, ప్రజా భద్రత, మహిళల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల పై ప్రత్యేక ద ృష్టి సారిస్తున్నామని తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాల రహిత కమీషనరేట్ నిర్మాణానికి క ృషి జరుగుతుందన్నారు. అపహరణలు, దాడులు, సాధారణ దొంగతనాలు వంటి కొన్ని నేరాల్లో స్వల్ప పెరుగుదల నమోదైనప్పటికీ, నిరంతర పర్యవేక్షణ, సీసీ కెమెరాల ఏర్పాటు, పోలీసుల పెట్రోలింగ్, ఆకస్మిక వాహనాల తనిఖీలు, కమ్యూనిటీ కాంటాక్ట్, విజబుల్ పెంపొందించడం, ప్రజలతో సమన్వయం, అవగహన కార్యక్రమాల ద్వారా నేరాల గుర్తింపు, విచారణ, స్పందన మరింత బలోపేతం అయ్యిందన్నారు. దీని వల్ల ప్రజా భద్రత, పోలీసులపై ప్రజల విశ్వాసం మరింత పెరిగిందని తెలిపారు. ఇది పోలీసుల సమర్థమైన దర్యాప్తు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, పటిష్టమైన నిఘా, ఇనార్మేషన్ వ్యవస్థ వల్ల సాధ్యమైందని తెలిపారు. నూతన సంవత్సరంలో శాంతి భద్రతలు భంగం కలగకుండా, ప్రజలు నిరభయంగా జీవించే వాతావరణాన్ని కల్పించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత పెంచి, నేర నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ, షీ-టీమ్స్, హెల్ప్ డెస్క్‌లను మరింత బలోపేతం చేసి, మహిళలు, యువతులు ఎలాంటి భయం లేకుండా బయటకు వెళ్లే పరిస్థితిని కల్పిస్తామని తెలిపారు. మహిళలపై వేధింపులు, అసభ్య ప్రవర్తనకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**సైబర్ నేరాలపై ప్రజల్లో చైతన్యం రావాలి...**
అదే విధంగా సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో మరింత చైతన్యం రావాలని ఆర్థిక ఈ నూతన సంవత్సరంలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతామని తెలిపారు. డ్రగ్స్, మత్తు పదార్థాల సరఫరా, వినియోగంపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తామని చెప్పారు. యువత భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాలపై ప్రజల సహకారంతో పూర్తిగా అరికడతామని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖతో కలిసి పనిచేసినప్పుడే శాంతియుత, సురక్షిత సమాజం సాధ్యమవుతుందని, ఏచిన్న సమాచారం అయినా పోలీసులకు అందించాలని పిలుపునిచ్చారు. 2025 సంవత్సరంలో, చెన్నూర్‌లోని ఎస్‌బీఐ బ్రాంచ్-02లో ఒక భారీ ఆర్థిక మోసపు కేసులో నగదు దుర్వినియోగం, ఎస్‌బీఐ బంగారు రుణ ఖాతాదారుల బంగారం దోపిడీ జరిగిందని, ఈ నేరం వల్ల 360 నిజమైన గోల్డ్ లోన్ ఖాతాల నుండి 20.154 కిలోల బంగారం గల్లంతైందని చెప్పారు. అయితే ఈ మొత్తం బంగారం పూర్తిగా రికవరీ చేయడం గర్వంగా ఉందన్నారు. 42 నకిలీ గోల్డ్ లోన్ ఖాతాల ద్వారా 4.2 కిలోల బంగారం చూపించి, వాస్తవంగా ఎలాంటి బంగారం తాకట్టు పెట్టకుండా రూ. 1.75 కోట్ల రుణం పొందినట్లు విచారణలో తేలిందని చెప్పారు. తదుపరి దర్యాప్తులో నకిలీ గోల్డ్ లోన్లు మరియు ఏటీఎం మానిప్యులేషన్ ద్వారా మొత్తం రూ.1,75,69,600/- దుర్వినియోగం జరిగినట్లు, అలాగే దొంగిలించిన బంగారాన్ని తాకట్టు పెట్టి ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల నుంచి సుమారు రూ.10 కోట్ల రుణాలు పొందినట్లు వెల్లడైందని తెలిపారు. గత జూలైలో మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు సీనియర్ నాయకులు ఆత్రం లచ్చన్న, చౌదరి అంకుభాయి అలియాస్ అనితక్క లొంగి పోయినట్లు తెలిపారు. అలాగే మొత్తంగా కమిషనరేట్ పరిధిలో 7,50,589 కేసులు నమోదు చేశామని, ఆ కేసులలో రూ. 22,89,96,145 లు జరిమానా విధించినట్లు తెలిపారు.



# అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తాం : ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి

**పెంచికల్‌పేట్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో 26 మంది లబ్ధిదారులకు శనివారం ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారులు వెంటనే ఇళ్ల పనులను ప్రారంభించాలని సూచించారు. పేదల సొంత ఇంటి కల సాకారం చేయడమే లక్ష్యమన్నారు. అర్హులైన వారందరికి దశల వారీగా అదేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు రాజకీయాలను పక్కన పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.



నియోజక వర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీకి 20 నూతన ఇళ్ల మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రాంచందర్, రవి, రుకుంబాయి, ఉమాదేవి, రాజేశ్వరి, వెంకటేష్ పాల్గొన్నారు. దహెగాం మండల కేంద్రంలోని 29 మంది ఇందిరమ్మ లబ్ధిదారు లకు శనివారం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు మంజూరు పత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ కొత్తగా గెలిచిన సర్పంచ్‌లు రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివ ృద్ధి చేయాలని చెప్పారు. తారతమ్య భేదాలు మరిచి పోవాలని హితవులు పలికారు. ఆతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మించుకునేందుకు ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఎంపీడీవో నస్రుల్లా, ఎంపీవో శ్రీనివాస్, ఏఈ సందీప్, కార్యదర్శులు, సర్పంచులు జయలక్ష్మి, శంకర్, మల్లీశ్వరి, మలక్క, గోపాల్, సత్యనారాయణ, భారతి, సతీష్, మహేష్, పరమేష్ పాల్గొన్నారు.




# స్టడీ మెటీరియల్ పంపిణీ

**ముథోల్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులు చదువుపై నిర్లక్ష్యం చేయవద్దని సెల్ ఫోన్‌కు టీవీకి బానిస బానిస కావద్దని ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్ రావు పటేల్ అన్నారు. బైంసా మండలంలోని వానల్ పహాడ్ మాటేగాం గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు తమ ట్రస్టు తరపున ఆయన ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకొని భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలా అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలభిషేకం

**దండేపల్లి, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకున్న మంచిర్యాల శాసన సభ్యుడు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు. సీఎం రేవంత్ రెడ్డి భట్టివిక్రమార్కులకు శనివారం గూడెం మాజీ ఎంపీటీసీ తోటమోహన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు రైతులకు ఎంతో కాలంగా ఎదురుచూసిన రైతులకు లిఫ్ట్ ఇరిగేషన్‌లు మంజూరుచేయడం. పట్ల ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రైతులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# గ్రూప్-2 ఉద్యోగాలు సాధించిన వారికి సన్మానం

**నిర్మల్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో చదువుకుని గ్రూప్2 ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు శనివారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమన్ అలీ అనుమానం చేశారు. గ్రంథాలయంలో ఉండి పుస్తకాలను చదివి రాజు దయాకర్ రాజ్ కుమార్ హరికృష్ణ జ్యోతి శ్రీనివాస్ రిసెందర్ ఉద్యోగాలు సాధించాలని వారికి శాలువాతు సత్కరించి మెమోటో అందజేశారు. కార్యక్రమంలో సమరసింహారెడ్డి గ్రంథాలయ అధికారి మోహన్ సింగ్ రాథోడ్ పాల్గొన్నారు.



## జీవాల రక్షణకు నట్టల
# నివారణ మందులు వేయించాలి

**కాసిపేట, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం ధర్మారావుపేటలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి సరిత, ఉప సర్పంచ్ గోపు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పార్వతి మల్లేష్, మాజీ ఉప సర్పంచ్ ఉడుతల రాజన్నలతో కలిసి మూగ జీవాలకు మందులు వేశారు. అనంతరం పశువైద్యాధికారి సరిత మాట్లాడుతూ... వర్షాకాలం, శీతాకాలం తర్వాత గొర్రెలు, మేకలకు వచ్చే అంతర్గత పరాన్న జీవుల వల్ల కలిగే నష్టాలను నివారించడానికి నట్టల మందు వేయించడం ఎంతో అవసరమన్నారు. సకాలంలో మందులు వేయడం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడి, గొర్రె కాపరులకు ఆర్థిక లాభం చేకూరుతుందన్నారు. పశు పోషకుల సంక్షేమమే ధ్యేయంగా నట్టల నివారణ మందులు వేస్తున్నామని ఉప సర్పంచ్ గోపు శ్రీనివాస్ అన్నారు. పశువుల ఆరోగ్యం పట్ల యజమానులు



అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఉచిత మందులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలోని గొర్రెలు, మేకలకు వ్యాధులు సోకకుండా ముందస్తుగా ఈ నివారణ చర్యలు చేపట్టామన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో గొర్రెలు, మేకల పెంపకం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నట్టల నివారణ మందులను గొర్రె కాపరులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఆశ వర్కర్లకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

## కలెక్టరేట్ ధర్నాలో సీఐటీయూ నాయకులు




**మంచిర్యాల, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
ఆశ వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, ఎండీఏ సర్వే చేసిన బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. నస్పూ ర్‌లోని కలెక్టరేట్ ఎదుట శనివారం ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కుమా ర్ దీపక్‌కు అందించారు. అంతకు ముందుగా జాతీయ రహదారి వద్ద గల కమాన్ నుంచి ర్యాలీగా కలెక్టరేట్‌కు వచ్చారు. ప్రధాన ద్వారం ఎదుట ధ ర్నా చేశారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, ఎండిఏ సర్వేలు చేసిన డబ్బులు చెల్లింపులో జాప్యం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అశాలను పారితోషికంగా పేరిట వెట్టి చాకిరి చేయిస్తున్నయన్నారు. కనీస వేతనం ఇ వ్వకుండా శ్రమ దోపిడికి గురి చేస్తున్నయన్నారు. ఆశాల సమస్యలను పరిష్కరించకుంటే రానున్న రోజుల్లో ఆందోళన ఉద ృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అ ధ్యక్షురాలు సమ్మక్క, యూనియన్ వర్కింగ్ ప్రసిడెంట్ శోభ, నాయకులు విజయలక్ష్మి, నాగుబాయి, పద్మ, సీఐటీయూ నాయకులు ప్రకాష్, వెంకటస్వామి, దేవదాస్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## హిందువులపై దాడులను ఖండించాలి

**బేల, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న మారణ హోమాన్ని నిరసిస్తూ బేల మండల కేంద్రంలో బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. శనివారం నిరసన ర్యాలీ చేపట్టి శివాజీ చౌక్ లో జాతీయ రహదారిపై దిష్టిబొమ్మ దగ్ధం చేసి, నిరసన నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా బజరంగ్‌దళ్ జిల్లా ధర్మ ప్రచార ప్రముఖ శ్రీరామ్ శర్మ మాట్లాడుతూ... పలు ఇతర దేశాలలో హిందువులపై పైశాచికంగా ఉన్మాది చర్యలకు పాల్పడడం హేయమన్నారు. బంగ్లాదేశ్ లో హిందూ యువకుడిని పెట్రోల్ పోసి తగలబెట్టడం దారుణమన్నారు. ఇటువంటి సంఘటనలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఇప్పటికైనా హిందువులంతా మేల్కొని ఐక్యంగా ఉంటూ ప్రజాస్వామ్యబద్ధంగానే ప్రతిఘటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

### క్షయ వ్యాధి నిర్మూలన

## అందరి బాధ్యత



**ఉట్నూర్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన అధికారిని డాక్టర్ సుమలత అన్నారు. శనివారం ఇంద్రవెల్లి మండలంలో కళావతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్షయ వ్యాది గ్రస్తుల పోషణ కిట్లు పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. కళావతి ఫౌండేషన్ చైర్మన్ అశోక్ క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక కృషి చేయడం అభినందనీయం నియమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పై సాయన్నతో పాటు వైద్య సిబ్బంది, క్షయ వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు.

## సైబర్ మోసం.. ఖాతా ఖాళీ

**ఉట్నూర్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
సైబర్ నేరగాళ్లు ఓ వ్యాపారి ఖాతాలో సొమ్ము మొత్తం ఊడ్చేసిన ఘటన చోటుచేసుకుంది.. బాధితుడి కథనం ప్రకారం.. ఉట్నూరుకు చెందిన మహ్మద్ కరీముద్దీన్ 'కరీం ఏజెన్సీ' పేరిట వ్యాపారానికి సంబంధించి హెచ్‌డీఎఫ్సీ బ్యాంకులో కరెంట్ అకౌంట్ ద్వారా లావాదేవీలు నిర్వహిస్తుంటారు. ఈ నెల 23న తనకు ఎలాంటి ఓటీపీ రాకుండా అకౌంట్ నుంచి మూడు విడతల్లో రూ.2.12 లక్షలు సైబర్ నేరగాళ్లు డ్రా చేశారని బాధితుడు వాపోయాడు. ఆయన ఈ నెల 24న బ్యాంకుకు వెళ్లి.. లావాదేవీలకు ప్రయత్నించగా ఖాతాలో డబ్బులేదని బ్యాంకు సిబ్బంది చెప్పారు. బాధితుడు ఒక్కసారి నివ్వెరపోయారు. బ్యాంకు స్టేట్మెంట్ తీసుకొని పరిశీలించగా.. ఈ నెల 23న మొదటిసారి రూ. లక్ష, రెండోసారి మరో రూ. లక్ష మూడోసారి రూ.12వేలు మొత్తం మూడు విడతల్లో రూ.2.12 లక్షలు తన ఖాతా నుంచి విత్రా చేసినట్లు తెలుసుకొని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తాను ఎవరి చేతికీ సెల్‌ఫోన్ ఇవ్వలేదని, ఓటీపీ చెప్పలేదని, ఎలాంటి కాల్స్‌కు స్పందించలేదన్నారు. తన ఖాతా నుంచి డబ్బులు మాయం కావడంపై ఆందోళన చెందారు. బ్యాంకు అధికారులు, సైబర్ క్రైమ్ అధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. ఎస్ఐ ప్రవీణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా



## సర్పంచ్ మోర్ పల్లవి దత్తహరి పటేల్

**కుభీర్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని సర్పంచ్ మోరే పల్లవి దత్తహరి పటేల్ అన్నారు. శనివారం మండలంలోని గోడపూర్ గ్రామమలో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరాల పంపిణి కార్యక్రమంలో పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన పై నమ్మకంతో గ్రామ ప్రజలు ఓట్లు వేసి గెల్పించి ప్రజలకు ముందుగా కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామమలో ఏదైనా సమస్య ఉన్న పరిశీలించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అదే గ్రామమలో ఉన్న ప్రతి ఒక్క యువకులకు గ్రామ పెద్దల సహకారం తో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించేందుకు సాయశక్తులగా క ృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దిగంబర్ పటేల్ పుండ్లిక్ రమేష్ వనితా గ్రామస్తులు మహిళలు తదితరులు ఉన్నారు.



## సత్తా చాటిన వారే విజేతలు

**ఆదిలాబాద్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
అథ్లెటిక్స్ వ్యక్తిగత క్రీడ అని, అందులో సత్తా చాటిన వారే విజేతలుగా నిలుస్తారని జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం వారు జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలను ప్రారంభించారు. మెరిట్ సాధించిన క్రీడాకారులు వచ్చే ఏడాది జనవరి 2న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ పోటీల్లో పాల్గొంటారని జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి పి.రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీజీఎస్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ రాకేష్, సౌమ్య పాల్గొన్నారు.

# సామాజిక సేవలో వాలంటీర్లు ముందుండాలి



**నార్నూర్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
సామాజిక సేవలో జాతీయ సేవా పథకం వాలంటీర్లు ముందుండాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బాలాజీ కాంబ్లే అన్నారు. నార్నూర్ మండలం మహాగావ్ పంచాయతీ పరిధిలోని సేకుగూడ గ్రామం రైతు వేదిక పరిసర ప్రాంతాలలో వాలంటీర్లు శనివారం పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ జాతీయ సేవ పథకం శీతాకాలం శిబిరాలు ప్రారంభమయ్యాయని, వారం రోజులపాటు వాలంటీర్లు పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భీంబాయి, కళాశాల ప్రిన్సిపల్ కేశవులు, మల్కు పటేల్, అధ్యాపకులు వెంకటరమణ, జలేంధర్, వాలంటరీలు ఉన్నారు.

### మాజీ ఎమ్మెల్యే కూతురు

## మృతి పట్ల మంత్రి సంతాపం



**ముథోల్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
ముథోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కుమార్తె మృతి పట్ల జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుశనివారం సంతాపం ప్రకటించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ నేపథ్యంలో ముథోల్ నియోజకవర్గ సర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని రద్దు చేశారు. సంతాపం వ్యక్తం చేసి, మౌనం పాటించారు.

# జీవాల రక్షణకు నట్టల నివారణ మందు తప్పనిసరి



**జన్నారం, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
గొర్రెలు, మేకల సంరక్షణకు నట్టల నివారణ మందులు వేయించడం అవసరమని మండల పశువైద్యాధికారి శ్రీకాంత్ అన్నారు. శనివారం రోటిగూడ, చింతలపల్లి గ్రామాల్లో 3,200 గొర్రెలు, 800 మేకలకు మందులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. చలికాలంలో జీవాలను జాగ్రత్తగా చూసుకోవాలని, మందులతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది 2 గ్రామాల సర్పంచ్ లు పంజాల నరేష్, బెల్లంపల్లి గోపాల్, ఉప సర్పంచ్ లు , రైతులు, సిబ్బంది ఉమేష్, కిషన్, సంజీవ్,రమేష్ పాల్గొన్నారు.

## అన్నదమ్ముల మధ్య భూ వివాదం

**లక్ష్మణచాంద, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు అన్న అన్నదమ్ముల మధ్య భూమి విషయమై గొడవ జరిగింది. అన్నదమ్ములైన శాంతాపురం గణేష్, తలారి గంగాధరకు మధ్య కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. శనివారం ఉదయం శాంతాపురం గణేష్ తన ఇంటి వద్ద వారి అమ్మతో మాట్లాడుతుండగా.. తలారి గంగాధర్ అక్కడికి వెళ్లి గణేష్‌పై కోపంతో కర్రతో తలపై కొట్టాడు. బలమైన గాయాలు కావడంతో వెంటనే చికిత్స కోసం అతడిని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# వాగులు దాటేదెలా..?

- నేటికీ పూర్తి కాని పలు వంతెనల నిర్మాణాలు
- ఏళ్లు గడుస్తున్నా తీరని వెతలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



**కెరమెరి, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

భారీ వర్షాలు కురిస్తే చాలు ఆ గ్రామాల ప్రజలు ఆరిగోస పడాల్సిందే. కెరమెరి మండలంలో దశాబ్దం క్రితం మొదలు పెట్టిన వంతెన నిర్మాణ పనులు పూర్తి కాక పోవడంతో ప్రతి ఏటా వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాగులు పొంగితే సాహసం చేయక తప్పడం లేదు. మండలంలోని అనార్‌పల్లి, లక్మాపూర్ వాగులపై వంతెనలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు లక్మాపూర్ వాగు ఉప్పొంగి ప్రవహించింది. లక్మాపూర్ గ్రామానికి చెందిన కవిత, పవన్ దంపతుల ఏడాదిన్నర వయస్సు గల కుమారుడు ఉండగా అతడికి జ్వరం రావడంతో చికిత్స నిమిత్తం మండల కేంద్రానికి వెళ్లాలంటే వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. చేసేది లేక ప్రమాదం అ ని తెలిసిప్పటికీ తన కుమారుడిని చేతిలోపైకి ఎత్తి పట్టుకుని నిండుగా ప్రవహిస్తున్న వాగుదాటుతూ మండల కేంద్రానికి చేరుకుని చికితస అందించారు. మరో వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయ పడగా అతనిడికి ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించే క్రమంలో గ్రామంలోని యువకులు అతడిని మంచంపై పడుకోబెట్టి వాగు దాటించారు.

**వాగు అవతలి వైపు ఉన్న...**

లక్మాపూర్, అనార్‌పల్లి గ్రామాల సమీపంలో వాగు అవతలి వైపు ఉన్న కరంజీవాడ, పెద్ద కరంజీవాడ, జన్నాపూర్, బోరిలాల్‌గూడ, అంద్‌గూడ, శంకర్‌లొద్ది తదితర గ్రామాల ప్రజలు ప్రతి నిత్యం వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి రాక పోకలు సాగిస్తారు. అలాగే ఆదివారం జరిగే వార సంతకు వచ్చి నిత్యావసర సరుకులు కొనుగోలు చేస్తారు. వీరందరికి వర్షాకాలం ఓ ఆపద కాలం ఉన్నటుండి వర్షాలు కురిస్తే పస్తులుండాల్సిందే. ఒక వేళ తినడానికి కావాల్సిన గ్రాసం ముందే నిలువ ఉంచుకున్నా ఏదైనా అత్యవసరమైతే ప్రాణాలను పనంగా పెట్టి వాగు దాటాల్సిందే. ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మారినా తమ కష్టాలు మాత్రం తీరడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సాంగ్వీ, కేలి(బి) గ్రామాల మధ్య..**

మండలంలోని సాంగ్వీ, కేలి(బి) గ్రామాల మధ్య లోలెవల్ వంతెనలు ఉండడంతో వంతెన అవతలి వైపున ఉన్న కేలి(బి), కేలి(కె), పర్సువాడ, గౌరి, లెండిగూడ, బోలాపటార్‌తో పాటు ఇందిరానగర్, కైరి, ఆగర్‌వాడ, ఇందాపూర్ తదితర గ్రామాలతో పాటు మహారాష్ట్రలోని జీవితి గ్రామాల ప్రజలు గంటల తరబడి వరద ఉధృతి తగ్గే వరకు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

---

## గుర్తుతెలియని వాహనం
# ఢీకొని ఒకరు మృతి

**ముథోల్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**



తానూరు మండలం బోల్సి గ్రామానికి చెందిన అరవింద్ అనే యువకుడు గుర్తు తెలియని వాహనం ఢీకొని, మరణించిన ఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... తానూరు మండలం బోల్సా గ్రామానికి చెందిన అరవింద్ (33)అనే యువకుడు భైంసా పట్టణంలోని ఔట్సోర్సింగ్ విధానం ద్వారా ప్రభుత్వ అస్పత్రిలో విధులు నిర్వర్తిస్తుంటాడని, శనివారం సాయంత్రం విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వెళుతుండగా... భైంసా మండలంలోని మాంజ్రి గ్రామం దాటి సరిహద్దు ప్రాంతంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొనీ రోడ్డు ప్రమాదం సంబంధించిందని పేర్కొన్నారు. బలమైన గాయాల పాలైన అరవింద్ ని మొదట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా,అరవింద్ అప్పటికే మరణించారు. అయితే ప్రమాదం ఏ వాహనం ద్వారా సంభవించిందో తెలియాల్సి ఉంది. మృతునికి భార్య, ఒక కూతురు, కుమారుడు ఉన్నారు.

## వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ

**బెల్లంపల్లి, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఏసిపి రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల వివరాలను ఆయన పరిశీలించారు. ఈ ఏడాది నమోదైన కేసుల వివరాలను సీఐ శ్రీనివాస రావును అడిగి తెలుసుకున్నారు.

---

# కదం తొక్కిన జర్నలిస్టులు.. ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా

**ఆదిలాబాద్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

జీవో నంబర్ 252ను తక్షణమే సవరించాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరం, టీ యూడబ్ల్యూజే(హెచ్ 143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు రమేశ్ మాట్లాడుతూ.. కొత్త జీవో వల్ల అనేక మంది జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు అక్రిడిటేషన్లు కోల్పోవాల్సి వస్తున్నదన్నారు. అనంతరం జర్నలిస్టు సమస్యలపై కలెక్టర్ రాజ ర్షి షాకు వినతిపత్రం అందజేశారు. అలాగే అక్రిడిటేషన్ కార్డుల తోపాటు జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ రాజార్షి షాకు యూనియన్ తరపున వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.రాజు, ఉపాధ్యక్షులు ఎంఎ అన్వర్, యూనియన్ నాయకులు పిట్ల రాము, సంతోష్, సుభాష్, వీరేష్, రమేశ్, ప్రశాంత్, సతీష్, నామ్‌దేవ్, రత్నాకర్, శ్రీనివాస్, దశరథ్, మహబూబ్ ఖాన్, రాజేశ్వర చారి, దేవ రెడ్డి, భూమేశ్, తేజ, సత్యనారాయణ పాల్గొన్నారు.




**డెస్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో..**

డెస్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలోనూ జీవో 252ను సవరించాలని కోరుతూ ఆదిలాబాద్ కలెక్టరేట్ ఏవో ఎస్తర్ వర్ణకు వినతిపత్రం అందించారు. డెస్క్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ గౌరవ అధ్యక్షుడు దత్తాత్రి, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెడపట్ల సురేష్, షేక్ మొయిజ్, ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ కన్వీనర్ ఎం.సుధాకర్, డెస్క్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ కన్వీనర్ ఇందూర్ సాయిరాం, కో-కన్వీనర్‌లు నిలేష్, రాజన్న, సభ్యులు రాజు, ఆరీఫ్, సుజాత, స్వామి, వంశీ పాల్గొన్నారు.

---

## ఎంపీడీవోగా ఉద్యోగం సాధించిన పంచాయతీ కార్యదర్శికి సన్మానం

**నార్నూర్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**



పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూ ఎంపీడీవో గా ఉద్యోగం సాధించడం హర్షనీయామని మాజీ సర్పంచ్ రాథోడ్ సావిందర్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం మాన్కాపూర్ పంచాయతీ పరిధిలోని రాజుల్‌గూడ గ్రామంలో ఎంపీడీవో లవ్ కుమార్ మాన్కాపూర్ పంచాయతీ కార్యదర్శి నీరజ్‌ను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ సందరరేగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తు గ్రూప్ 1 పరీక్షలో ఉత్తీరు?లై ఎంపీడీవోగా ఉద్యోగం సాధించడం గర్వకారణమని అన్నారు. నేటి యువత ఎంపీడీవో ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ రామేశ్వర్,ఉపసర్పంచ్ రాథోడ్ గణేష్,మాజీ ఉపసర్పంచ్ రాథోడ్ గోవింద్, గణేష్, గోవింద్ ఉన్నారు.

---


# అంతర్రాష్ట్ర సైబర్ నేరగాడి అరెస్టు

**దేశవ్యాప్తంగా 37 కేసులు నమోదు**

**అదుపులోకి తీసుకొన్న ఆదిలాబాద్ పోలీసులు**

**ఆదిలాబాద్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఒకరిని అరెస్ట్ చేసినట్లు ఆదిలాబాద్ జిల్లా పోలీసులు తెలిపారు. చనిపోయిన వారి కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని ఆర్థిక సహాయం పేరిట మోసాలకు పాల్పడుతున్న మహమ్మద్ ఫారూఖ్ అలియాస్ ఫారూఖ్‌ను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరా ప్రకారం.. హైదరాబాద్‌లోని అంబర్‌పేట్‌కు చెందిన ఫారూఖ్‌పై డిసెంబర్ నెలలో ఆదిలాబాద్ జిల్లా కైలాస్‌నగర్‌కు చెందిన మహమ్మద్ అఖీల్ అహ్మద్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదైంది. ఈనెల 7న మహమ్మద్ ఫారూఖ్ వాట్సాప్ కాల్ చేసి అహ్మద్ అన్న అస్లాం మౌలానాకు శ్రేయోభిలాషినని చెప్పాడు. రూ.లక్ష ఆర్థిక సహాయం పంపిస్తానని నమ్మబలికాడు. నమ్మకం కలిగించేందుకు నకిలీ ట్రాన్స్‌జక్షన్ స్రీన్ షాట్లు పంపి, వివిధ కారణాలు చెప్పి తిరిగి చిన్న మొత్తాలు పంపించమని కోరాడు. దీంతో అహ్మద్ రూ.58,500లను ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఖాతాకు నగదు బదిలీ చేయగా, మోసానికి గురైనట్టు గ్రహించాడు. పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టి ఆదిలాబాద్ ఐటీ సెల్ సాంకేతిక సహకారంతో బ్యాంక్ రికార్డులు, వాట్సాప్, గూగుల్ డేట, ఐపీ అడ్రసులు, ఐఎంఈఐ వివరాలు సేకరించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఈనెల 26న ఉదయం మావల మండలంలోని రాంనగర్‌లో ఫారూఖ్‌ను పట్టుకున్నారు. విచారణలో నిందితుడు నేరాలను అంగీకరించగా, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డేటా ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్ రాష్ట్రాల్లో మొత్తం 37 సైబర్ కేసుల్లో నిందితుడిగా ఉన్నట్టు వెలడైంది. సాక్ష్యాధారాల ఆధారంగా నిందితుడిపై కేసు నమోదు చేశారు. నిందితుడిని న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా 15 రోజుల న్యాయ రిమాండ్ విధించారు. అంబర్ పేటలో నమోదైన కిడ్నాపింగ్ కేసులపై కూడా విచారణ కొనసాగుతోందని మావల ఎస్సై రాజశేఖర్ రెడ్డి వెల్లడించారు.



---

# కూరగాయల సాగుకు ప్రోత్సాహం

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆసిఫాబాద్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**

కూరగాయలు సాగు చేసే రైతులను మరింత ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సమీకృత ఉద్యాన మిషన్ పథకం కింద ఒక ఎకరా సాగు చేసే రైతుకు రూ.9,600రాయితీ రూపంలో ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఉద్యానవన శాఖ ఒక ఎకరాలో కూరగాయలు సాగు చేస్తే 6టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేసింది. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు కొనుగోలు, సస్యరక్షణ చర్యలతో పాటు యాజమాన్య పద్ధతుల కింద ఎకరాకు రూ.24వేలు ఖర్చు అవుతుందని లెక్కించింది. ఈ క్రమంలో 40శాతం రాయితీ ఉత్పత్తిదారుల ఖాతాలో నేరుగా జమ చేయాలని ఆదేశించింది. టమాట, బెండ, దొండ, కాకర, చిక్కు డు, పచ్చి మిరప, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, క్యాప్సికం, సోరకాయ తదితర తోటల సాగుకు ముందుకు వచ్చే రైతులు సంబంధిత ఉద్యాన శాఖాధికారులకు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి రాయితీకి ఎంపిక చేస్తారు. రెండున్నర ఎకరాల వరకు రాయితీ అందించనున్నారు. సాగు ప్రారం భించి గుర్తింపు పొందిన నర్సరీలు లేదా ఉద్యాన వన శాఖ నుంచి నారు లేదా విత్తనాలు కొనుగోలు చేస్తే వెంటనే నిధులు జమ చేస్తారు. ఈ నిర్ణయం సాగుదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాయితీ మూలంగా రాబోయే రోజుల్లో కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కూరగాయల సాగు విస్తీర్ణం పెరిగి కొరత తీరే అవకాశం ఉంది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో



వానాకాలం, యాసంగి సీజన్లను కలుపుకొని 7,800 ఎకరాల్లో వివిద కూర గాయల పంటలను రైతులు సాగు చేస్తున్నారు. జిల్లాలో సుమారుగా 6,200మంది రైతులు కూరగాయలు సాగు చేస్తూ జీవనం పొందుతున్నా రు. జిల్లాలో పెద్దగా జలవనరులు లేక ప్రభుత్వ ప్రోత్సాహం లేని కారణంగా సాగుకు దూరంగా ఉంటున్నారు. జిల్లాలో అధికంగా స్థానిక అవసరాల మేరకే కూరగాయలు ఉత్పత్తి చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు అర, ఒక ఎకరం భూమిలో మాత్రమే సాగు చేసే అవకాశాలు ఉన్నాయి.

# దాని గురించి మాట్లాడటం ఇష్టం లేదు




ప్రభాస్‌తో కలిసి 'ది రాజాసాబ్' అంటూ సందడి చేసేందుకు నిధి అగర్వాల్ సిద్ధమయ్యారు. వీరిద్దరి కాంబోలో తెరకెక్కిన ఈ సినిమా జనవరి 9న విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా నిధి వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. "ఈ సినిమాలో ప్రతిఒక్కరి పాత్రకు ప్రాధాన్యం ఉంది. ప్రభాస్ 6.2 అడుగులు, నేను 5.7 అడుగులు.. ఆయన హైట్‌ను బ్యాలెన్స్ చేయడం కోసం పెద్ద హీల్స్ వేసుకుని యాపిల్ బాక్స్‌లపై నిల్చున్నా. సహనా సహనా సాంగ్‌ను స్క్రీన్‌పై కొత్తగా చూస్తారు. కాస్ట్యూమ్స్ చాలా కలర్‌ఫుల్‌గా కనిపిస్తాయి. నిర్మాత ఏ విషయంలోనూ రాజీ పడలేదు. తెర పైనే కాదు.. నిజజీవితంలోనూ ప్రభాస్ స్వీట్ పర్సన్. నా కెరీర్‌లో అంత మంచి వ్యక్తిని చూడలేదు. ఆయన అతిథి మర్యాదల గురించి ప్రత్యేకంగా చెప్పాలి. ఇంటి నుంచి భోజనం తెప్పిస్తారు. నేను విరామ సమయంలో కుటుంబంతో గడుపుతాను. ధ్యానం చేసుకుంటా. సామాజిక సేవ కూడా చేస్తాను. కానీ, దాని గురించి బయటకు చెప్పడం నాకు ఇష్టం లేదు. విదేశాల్లో షూటింగ్‌కు వెళ్లినప్పుడు చిన్న గ్యాస్ సిలిండర్ వెంట తీసుకెళ్తాను. ప్రతిరోజు టిఫిన్, డిన్నర్ నేనే వండుకుంటాను" 'రాజాసాబ్ విడుదలయ్యాక నా అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి చెబుతాను. తెలుగులో మూడు సినిమాలు చేస్తున్నా. ఇతర భాషల్లోనూ కొన్నింటికి సైన్ చేశా. 2026 మొత్తం బిజీనే. నాకు ఓటీటీ సినిమాలంటే ఇష్టం. డైరెక్ట్ ఓటీటీ ప్రాజెక్ట్‌లు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నా. మంచి కథ ఉంటే కచ్చితంగా చేస్తా. 2025లో రెండు ప్రత్యేక అనుభవాలు ఉన్నాయి. రాజాసాబ్ షూటింగ్, 'హరి హర వీరమల్లు' ప్రచార సమయంలో పవన్ నన్ను ప్రశంసించడం ఎప్పటికీ మర్చిపోలేను" అని నిధి చెప్పారు.



# 'ఛాంపియన్' అందరిది

"కుటుంబ సమేతంగా చూడాల్సిన సినిమా 'ఛాంపియన్'" అన్నారు హీరో రోషన్. ఆయన.. అనస్వర రాజన్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని ప్రదీప్ అద్వైతం తెరకెక్కించారు. స్వప్న దత్, జీకే మోహన్, జెమినీ కిరణ్ నిర్మించారు. నందమూరి కల్యాణ్ చక్రవర్తి ముఖ్య పాత్ర పోషించారు. ఈ సినిమా ఇటీవల విడుదలైన నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. 'ఛాంపియన్' నాకెంతో ప్రత్యేకమైన సినిమా అన్నారు హీరో రోషన్. "ఇది పిల్లలతో కలిసి చూడాల్సిన చిత్రం. ఇది ప్రతి ఒక్కరికీ నచ్చింది" అన్నారు దర్శకుడు ప్రదీప్ అద్వైతం. ఈ కార్యక్రమంలో నందమూరి కల్యాణ్ చక్రవర్తి, స్వప్న దత్, జెమినీ కిరణ్, జీకే మోహన్, అనస్వర రాజన్, మిక్కీ జే మేయర్, రచ్చ రవి, సంజయ్ బలగం, యశ్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య సినిమాపై సర్‌ప్రైజ్..




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య హీరోగా ఇప్పుడు చేస్తున్న పలు చిత్రాల్లో మన టాలీవుడ్ లో కూడా చేస్తున్న సినిమా కూడా ఒకటి. దర్శకుడు వెంకీ అట్లూరితో చేస్తున్న ఈ సినిమా ఒక సాలిడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా తెరకెక్కిస్తుండగా ఈ సినిమాలో హీరోయిన్ గా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ మమిత బైజు సూర్య సరసన నటిస్తుంది. అయితే ఈ జంటపైనే నిర్మాత నాగవంశీ ఇంట్రెస్టింగ్ డీటెయిల్ అందించారు.ఒక రకంగా ఇది ఫ్యాన్స్ కి సర్ప్రైజ్ అని కూడా చెప్పాలి. ఎందుకంటే ఈ సినిమాలో సూర్య తన ఏజ్ కి తగ్గ రోల్ నే చేస్తున్నారట. ఒక 40 ప్లస్ వ్యక్తి 20 ప్లస్ అమ్మాయితో లవ్ ట్రాక్ ఇందులో కనిపిస్తుందని నాగవంశీ అసలు విషయం రివీల్ చేశారు. అంతే కాకుండా ఇందులోనే బ్యూటిఫుల్ ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ఉంటాయట. దీనితో ఈ కాన్సెప్ట్ విన్న ఫ్యాన్స్ ఒకింత ఎగ్జైట్ ఫీల్ అవుతున్నారు. మరి ఆన్ స్క్రీన్ ఇదెలా ఉంటుందో చూడాల్సిందే.

# రాజుగారి పెళ్లిరో.. ఊరువాడ లొల్లిరో



అనగనగా ఒక రాజు' చిత్రంతో సంక్రాంతి బరిలో వినోదాలు పంచేందుకు సిద్ధమవుతున్నారు నవీన్ పొలిశెట్టి. ఆయన హీరోగా నటించిన ఈ సినిమాని మారి తెరకెక్కించారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. మీనాక్షి చౌదరి కథానాయిక. ఈ చిత్రం జనవరి 14న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ప్రచార పర్వంలో భాగంగా శుక్రవారం ఈ చిత్ర రెండో గీతాన్ని విడుదల చేశారు. "రాజుగారి పెళ్లిరో.. ఊరువాడ లొల్లిరో.. రాదు మళ్లిరో.. ఎంజాయ్ ఫుల్లిరో" అంటూ హుషారుగా సాగిన ఈ పాటకు మిక్కీ జే మేయర్ స్వరాలు సమకూర్చగా.. చంద్రబోస్ సాహిత్యమందించారు. అనురాగ్ కులకర్ణి, సమీర భరద్వాజ్ ఆలపించారు. శేఖర్ మాస్టర్ నృత్యరీతులు అందించారు. ఈ పాటలో నవీన్, మీనాక్షి కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. ఈ సినిమా ఈ సంక్రాంతికి ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్విస్తుందని చిత్ర వర్గాలు ధీమా వ్యక్తం చేశాయి.

# అఖండ సీక్వెల్..



టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ.. లీడ్ రోల్ లో రూపొందిన అఖండ 2: తాండవం రీసెంట్ గా రిలీజ్ అయిన విషయం తెలిసిందే. బ్లాక్ బస్టర్ హిట్ అఖండకు సీక్వెల్ గా మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను తెరకెక్కించిన ఆ సినిమా డిసెంబర్ 12వ తేదీన విడుదలైంది. అంతకుముందే ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. కొన్ని కారణాల వల్ల లేట్ అయింది.అయితే అఖండకు సీక్వెల్ గా రూపొందడంతో అంతా అఖండ 2 మూవీపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. మరోసారి బోయపాటి- బాలయ్య మ్యాజిక్ రిపీట్ అవుతుందని అంచనా వేశారు. నందమూరి అభిమానులను సినిమా ఆకట్టుకున్నప్పటికీ.. మిగతా ఆడియన్స్ పెట్టుకున్న అంచనాలను మాత్రం అఖండ సీక్వెల్ అందుకోలేదని కచ్చితంగా చెప్పవచ్చు.వివిధ చోట్ల లాజిక్ మిస్ అయిందని అనేక మంది సినీ ప్రియులు అభిప్రాయపడ్డారు. దానికి బోయపాటి క్లారిటీ ఇస్తున్నా.. ఆడియన్స్ మాత్రం స్వీకరించడం లేదు. ఏదేమైనా ఓవరాల్ గా మాత్రం మూవీ లవర్స్ అందరినీ ఆకట్టుకునే కంటెంట్.. అఖండ 2లో లేనట్లే! . పిల్లల్లో ఈ జ్ఞానం నింపడానికి, ప్రతి ఒక్కరికి సినిమాలోని మంచిని చేరవేయాలనే ఉద్దేశంతో మూవీ చూపించారని అన్నారు. అందులో విశ్రాంత సైనికులు ఉన్నారని తెలిపారు. ఈ నిర్ణయానికి, సినిమా నిలబెట్టాలనే తాపత్రయానికి థ్యాంక్స్ చెప్పారు.అఖండ 2 తాండవం సాక్షాత్తు పరమశివుని అనుగ్రహం ఉండడం వల్ల సాధ్యమైందని ఒక విశ్వ హిందూ పరిషత్ నాయకురాలు చెప్పారు. బాలయ్య సహా మొత్తం టీమ్.. ప్రతి సీన్ లో ధర్మాన్ని చూపించారని అన్నారు. అద్భుతమైన వివరణ ద్వారా ఏది నిజమో, ఏది అబద్ధమో, ధర్మ రక్షణ అంటే ఏంటో సినిమాలో చూపించారని చెప్పారు.సినిమా అనేది ఎంత ప్రభావమైనదో తెలుసని అన్నారు. ధర్మమంటే ఏంటో సినిమా ద్వారా చూపించారని కొనియాడారు. బోయపాటి, బాలయ్య సహా టీమ్ అంతా చేసిన ప్రయత్నం కేవలం సినిమా కాదని.. కనువిప్పు కలిగించే యథార్థ గాథ అని చెప్పారు. ఇలాంటి టెక్నాలజీ యుగంలో సనాతన ధర్మం ఎప్పుడూ అనంతమైనది ప్రూవ్ చేశారని చెప్పారు. అయితే డివైన్ ఎలిమెంట్స్ తో అఖండ-2 రూపొందిన సంగతి విదితమే.







# అడవి బిడ్డలకు విహార యాత్ర..!

## రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణా రావు వెల్లడి









■ హైదరాబాద్ తీసుకెళ్లి ఆధునిక ప్రపంచం చూపిస్తా ■ పర్యాటక శాఖ ద్వారా 30 బస్సులు ఏర్పాటు
■ ఆదివాసులు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి ■ అడవి బయట ఉన్న నాగరికత చూడాలి
■ ప్రతి ఒక్కరూ చదవాలి ■ పలూకా, బలుపం నేనే ఇస్తా ■ ఆదివాసీ గుడాల్లో అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు
■ ఉట్నూర్ మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి జూపల్లి

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

అడవులే ఆటపట్టుగా మనుగడ సాగిస్తున్న ఆదివాసులకు బయటి ప్రపంచపు సమాజం నాగరికత,సంస్కృతి చూపించి వారిలో సామాజిక చైతన్యం పెంపొందించేందుకు పర్యాటక, సాంకృతిక శాఖ ద్వారా వెయ్యి మంది ఆదివాసులను 30 బస్సులో హైదరాబాద్ కు విహారా యాత్ర కు తీసుకెళ్తానని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపెల్లి కృష్ణా రావు అన్నారు. శనివారం ఉట్నూర్ మండలం దొంగచింత గ్రామ పంచాయతీ పరిధిలోని కుమ్మరి కుంట గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కోలాం గిరిజనులను ఉద్దేశించి మాట్లాడారు. మినీ కాశ్మీర్‌గా పిలిచే ఉమ్మడి ఆదిలాబాద్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులు వస్తుంటారు. కానీ, ఇక్కడే పుట్టి పెరిగిన అడవి బిడ్డలకు ఆధునిక ప్రపంచం ఎలా ఉంటుందో తెలియకపోవడం కలచివేసిందని, అందుకే కుమ్మరికుంట గూడెం ఆదివాసీలను ప్రత్యేక బస్సుల్లో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు తీసుకువెళ్తామని మంత్రి జూపల్లి కృష్ణా రావుఅన్నారు. నగరంలోని చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ఆకాశ హర్మ్యాలు, మెట్రో రైళ్లు, ఎయిర్ పోర్టు,నగరవాసుల జీవన విధానాన్ని చూపిస్తామని మంత్రి అన్నారు.యువతకి క్రీడల పట్ల ఆసక్తి పెంచేలా హైదరాబాద్‌లో వారికి క్రికెట్, వాలీ బాల్, బ్యాడ్మింటన్ వంటి ఆటలను కూడా చూపిస్తామని చెప్పారు. ఆదివాసీలు కేవలం అడవికి పరిమితం కాకూడదని, వారు బయటి ప్రపంచాన్ని చూడాలి, జ్ఞానంతో వారి బతుకులను, వారి ప్రాంతాన్ని అభివ ృద్ధి చేసుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ పర్యటనకు అయ్యే రవాణా, భోజన, వసతి ఖర్చులన్నీ పర్యాటక, సాంస్క ృతిక శాఖ





భరిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 78 వసంతాలు గడిచినా, నేటికీ ఆదివాసీ గూడాల్లో దుతరే పరిస్థితులు కొనసాగడం విచారకరమని మంత్రి జూపల్లి కృష్ణా రావుఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల జీవన ప్రమాణాలు ఇంకా మెరుగుపడకపోవడంపై అధికారులతో చర్చించి, జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.అందుకు ఒక షరతు విధిస్తున్నానని అదేమిటంటే గూడెం లో ఉన్న ప్రతి ఒక్కరూ చదువడం రాయడం నేర్చుకోవాలన్నారు. గూడెం లోని మహిళలు, పురుషులు చదువుకొనే ఏర్పాటు చేస్తానన్నారు. పలుకలు, బలుపాలు, కాపీలు, పెన్నులు తమశాఖ ద్వారా అందిస్తానన్నారు. దుప్పట్లు,యువత కు క్రీడా సామాగ్రి,ప్రతి ఇంటికిపలుకలు, బలుపాలు, కాపీలు, పెన్నులు పంపిణి చేసేందుకు రూ. 50 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్, ఎఐసిసి కార్యదర్శి విశ్వనాథన్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, మాజీ ఎంపీ సోయం బాపు రావు, డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్, జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్, పోలీస్‌లు పాల్గొన్నారు.











# ప్రజా సేవలో సర్పంచులు ఆదర్శంగా నిలవాలి

**రాజకీయాలు పక్కన పెట్టి ప్రజాసేవకు ప్రాధాన్యం ఇవ్వాలి - ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలి**

**నూతన సర్పంచులకు మంత్రి జూపల్లి కృష్ణారావు దిశానిర్దేశం**



**నిర్మల్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
నూతనంగా ఎన్నికైన సర్పంచులు రాజకీయాన్ని పక్కన పెట్టి, ప్రజా సేవనే పరమావధిగా భావించి పనిచేయాలి అని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణా రావు పిలుపునిచ్చారు. నిర్మల్ నియోజకవర్గ నూతన సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సర్పంచులను సన్మానించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు మీపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించారని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అప్పుడే ప్రజా సేవలో మంచి పేరు తెచ్చుకోగలరని దిశా నిర్దేశం చేశారు.

**గ్రామసభలు నిర్వహించండి...**
గ్రామాల్లో పారదర్శక పాలన అందించడంలో గ్రామ సభల ప్రాముఖ్యతను మంత్రి వివరించారు. ప్రతి గ్రామంలో విధిగా గ్రామ సభలు నిర్వహించాలని, అభివృద్ధి ప్రణాళికల్లో ప్రజలను భాగస్వాములను చేయాలని ఆదేశించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన నిర్ణయాలు ప్రజల ముందే జరగాలని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, పేద ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందని రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టబోతోందన్నారు. ఈ పథకాల గురించి సర్పంచులు ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా చూడాలని మంత్రి కోరారు. ప్రజల మెప్పు పొందేలా పనిచేసి, ప్రతి సర్పంచ్ ఒక ఆదర్శ నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించారు.

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ ప్రభంజనం: మంత్రి**
ఇటీవల ముగిసిన పంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యతను ప్రదర్శించిందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. కాగా ఉమ్మడి జిల్లాలో మొత్తం 1551 స్థానాల్లో పార్టీల వారీగా గెలుచుకున్న వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, నియోజకవర్గ ఇన్చార్జి శ్రీహరి రావు, మాజీ మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి వేణుగోపాల చారి పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప మండల మహా పడిపూజ



**పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**



**దండేపల్లి, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
మండలంలోని గూడెంగుట్టలోని అయ్యప్ప మందిరంలో శనివారం అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహామండల పడిపూజ వైభవోపేతంగా జరిగింది. ఆలయంలో ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాతసేవ, పంచామృత అభిషేకం, అలంకరణ, హారతి, మంత్రపుష్పం ఆలయ వ్యవస్థాపకులు, గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమాచారులు ఆధ్వర్యంలో వేదపండితులు రజినేష్‌శర్మ వేద మంత్రోచరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప మందిరం దీక్షాపరులు, భక్తుల తో నిండిపోయింది. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవస్థానంలో ఆధ్వర్యంలో స్వామి తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అభినవ శబరిమలై అయ్యప్ప స్వామి సేవ సమితిసభ్యులు పాల్గొన్నారు.



**అటవీ సంపద, వన్యప్రాణుల**

# సంరక్షణ మనందరి భాధ్యత

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణ మనందరి భాధ్యత అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అటవీ భూముల సంరక్షణ, ఆక్రమణల నివారణ, వన్యప్రాణుల రక్షణ, అటవీ ప్రాంతంలో మంటల నియంత్రణ, వివిధ అంశాలపై పై విస్తృతంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాంతాలలో ఆక్రమణల విస్తరణను పూర్తిగా నిరోధించాలని, ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అటవీ ప్రాంతాల్లో అర్హత లేని వారికి సాగు భూములకు రైతు బంధు, రేషన్ వంటి ప్రభుత్వ ప్రయోజనాలను రద్దు చేయాలన్నారు. అటవీ నేరాల నియంత్రణ కోసం పోలీసు, అటవీ శాఖల అధికారులు సంయుక్తంగా జాయింట్ రైడ్లు, కార్డన్ సెర్చ్‌లు నిర్వహించాలని అన్నారు. వన్యప్రాణుల సమస్యలు, రహదారి భద్రత లో భాగంగా జిల్లాలోని రిజర్వ్ ఫారెస్ట్ గుండా వెళ్తున్న జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో వన్యప్రాణులు మరణిస్తున్నందున వాహనాల వేగం తగ్గించేందుకు స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు, సౌర బ్లింకర్లు ఏర్పాటు చేయాలని, రాత్రిపూట ట్రాఫిక్ నియంత్రణ అమలు చేయాలని అన్నారు. రిజిస్ట్రేషన్, నంబర్ ప్లేట్ లేని వాహనాల పట్ల కఠినంగా వ్యవహరించాలని, అవసరమైతే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అడవి మంటలు నివారణలో భాగంగా యువజన, స్వయం సహాయక సంఘాలు, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అడవుల్లో మేకలు, గొర్రెల మేతను నిషేధించాలని వాటి కాపరులకు ప్రత్యామ్నాయ మార్గాలు సూచించాలని, చెట్ల నరికివేతను గుర్తించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, అదనపు ఎస్పీ సురేందర్ రావు, డిఆర్డీఓ రవీందర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శేషారావు, ఏవో వర్ణ, అటవీ క్షేత్ర అధికారులు గులాబీ సింగ్, గణేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



# నాగోబా తైబజార్‌కు రూ.7.50 లక్షలు

**వేలం పాట నిర్వహించిన అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు**

**ఉట్నూర్, డిసెంబర్ 27 (ప్రభాత సమాచారం)**
జనవరి 17వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరిగే నాగోబా జాతర తైబజారుకు దేవాదాయ శాఖ అధికారులు, మెస్రం వంశస్థులు వేలం పాట నిర్వహించారు. శనివారం దర్బార్ హాల్లో నిర్వహించిన వేలం పాటలో తైబజార్‌కు రూ. 7.50 లక్షలు, విద్యుత్ సౌకర్యానికి రూ. 2.15 లక్షలు, పుట్నాలు పేలాలు విక్రయించుటకు రూ. 52 వేలు, కొబ్బరి ముక్కలు జమ చేయుటకు రూ. 26 వేలు వేలం పాటలో ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ అధికారులు రమేష్, ఆలయ కార్యనిర్వహణ అధికారి ముక్త రవి, ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావు, సర్పంచ్ మెస్రం తుకారాం తెలిపారు. గత ఏడాది జాతరలో వేలం పాట ద్వారా ఆలయానికి రూ. 9.97 లక్షల ఆదాయం రాగా, ఈసారి జాతరకు రూ. 10.43 లక్షల ఆదాయం వచ్చిందన్నారు.



